JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । బుధవారం 17-12-2025
Medchal - Malkajgiri । Wednesday 17-12-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 201 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 201 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


## అమర వీరులకు నివాళులర్పించిన గవర్నర్, భట్టి



✍ జయభేరి, సికింద్రాబాద్ :

విజయ్ దివస్ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఘనంగా నివాళులు అర్పించారు. త్రివిధ దళాల అధికారులు నివాళులు అర్పించి అమరవీరులకు గౌరవ వందనం చేశారు.భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడడంలో ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీ కీలక పాత్ర పోషించారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పేర్కొన్నారు. సాహసోపేతమైన నిర్ణయాలతో 1971 లో జరిగిన ఇండో పాక్ యుద్ధ రణరంగంలో భారత సైనికులు వీరోచిత పోరాటం మరువలేనిది అని కొనియాడారు. 1971లో ఈస్ట్ పాకిస్తాన్ గా కొనసాగిన బంగ్లాదేశ్ ను పాకిస్తాన్ నుండి విముక్తి కల్పించేందుకు జరిగిన భారత్ పాక్ యుద్ధంలో భారత సైన్యం జన విజయాన్ని సాధించిన నేపథ్యంలో విజయ దివస్ జరుపుకుంటున్నట్లు తెలిపారు. విజయ్ దివస్ లో ఆనాడు యుద్ధ భూమిలో పాల్గొన్న మాజీ సైనిక అధికారులు సైనిక ఉద్యోగులు పాల్గొని నివాళులర్పించారు.



## లక్షలాది మంది విద్యార్థులకు మెరుగైన విద్య

విద్యా రంగం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా నిలవాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి వివరించారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తో పార్లమెంట్‌లోని ఆమె ఛాంబర్‌లో సమావేశమయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా 105 శాసనసభ నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ప్రాధాన్యతను వివరించారు. 5 నుంచి 12 తరగతుల వరకు ఉండే ఒక్కో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల లో 2,560 మంది విద్యార్థులు ఉంటారని, మొత్తంగా 105 పాఠశాలతో 2.70 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా నాణ్యమైన విద్యాబోధన లభిస్తుందని చెప్పారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల లు సమీప ప్రభుత్వ పాఠశాలలకు విద్యా హబ్‌లుగా ఉండటంతో పరోక్షంగా లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని తెలియజేశారు.**

✍ జయభేరి, హైదరాబాద్ :

అత్యాధునిక వసతులు, లేబొరేటరీలు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుందని తెలిపారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు మరో రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు చెప్పారు. మొత్తంగా రాష్ట్రంలో విద్యా రంగం సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం రూ.30 వేల కోట్లు వెచ్చించినున్నట్లు తెలిపారు. ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక ప్రయోజన సంస్థ ఏర్పాటు చేయనున్నామని, తద్వారా సేకరించే రుణాలకు ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు, తెలంగాణలో విద్యా రంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపుతున్న చొరవను ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ అభినందించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల మోడల్ బాగుందన్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ SPC కి సంబంధించిన వివరాలను అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీలు మందాడి అనిల్ కుమార్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## గాంధీజీ ఆదర్శాలను మోడీ ప్రభుత్వం అవమానిస్తోంది

- మండిపడ్డ రాహుల్ గాంధీ

✍ జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 16 :

గ్రామీణుల కోసం దేశవ్యాప్తంగా అమలులో ఉన్న మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) పేరు మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ప్రతిపక్షనేత,

...మిగతాది 2 లో

## సాహితీ ప్రపంచంలో వారు చిరస్మరణీయులు

- ఆరుద్ర స్మారక తపాలా బిళ్ళ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు



✍ జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 16:

కవి జంటగా ఆరుద్ర, రామలక్ష్మి దంపతులు తెలుగు సాహితీ ప్రపంచంలో చిరస్మరణీయంగా నిలుస్తారని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. ప్రముఖ కవి, సాహితీవేత్త, పరిశోధకుడు ఆరుద్ర శత జయంతి సందర్భంగా హైదరాబాదు హోటల్ దసపల్లాలో మంగళవారం ఆయన స్మారక తపాల బిళ్ళ ఆవిష్కరణ కార్యక్రమంలో ముప్పవరపు వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వారసత్వం అంటే ఆస్తులు, పదవులు పంచుకోవడం కాదని, పెద్దలు చూపించిన మార్గాన్ని, వారి ఆలోచనలను భవిష్యత్ తరాలకు మరింత మెరుగైన మార్గంలో అందజేయడమే నిజమైన వారసత్వం అనిపించుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ జనరల్ వీణా కుమారి, ఆరుద్ర కుమార్తె కవితా చింతామణి, మనవడు గౌతమ్ చింతామణి, సాహితీవేత్త లగడపాటి సంగయ్య సహా పలువురు సాహితీ ప్రముఖులు ఆరుద్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ...

...మిగతాది 2 లో



## అసలు రైతులకు శిక్ష కౌలు రైతులపై కక్ష

- ఆడలేక మద్దెలోడు అన్నట్లు.. ప్రభుత్వ యూరియా పంపిణీ వ్యవహారం
- కాంగ్రెస్ పాలనలోనే యూరియా కొరత ఎందుకు వస్తోంది?
- టెనెన్సీ యాక్ట్ ప్రకారం ఇది అసలు రైతులు, కౌలు రైతుల మధ్య చిచ్చుపెట్టేలా ఉంది

✍ జయభేరి, హైదరాబాద్ :

ఇంటి నుండే యూరియా బుకింగ్ అనే నిర్ణయం కూడా అనుమానాస్పదంగా ఉంది. దళారులు రైతుల పేర్ల మీద యూరియా బుక్ చేసే అవకాశం ఉంది. నిరక్షరాస్యులైన రైతులు, స్మార్ట్ ఫోన్ వాడడం రాని రైతులకు ఈ నిర్ణయంతో ఇబ్బందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నెట్ వర్క్ లేని చోట సమస్యను

...మిగతాది 2 లో



## కవిత ఆరోపణలు

- ఐడీపీఎల్ భూములపై విచారణకు ఆదేశం

✍ జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 16:

నగరంలోని కూకట్‌పల్లిలోని సర్వే నంబర్ 376లో ఉన్న, రూ. 4 వేల కోట్ల విలువైన ఐడీపీఎల్ భూములపై తెలంగాణ ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఈ భూముల కబ్జా విషయంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పరస్పరం ఆరోపణలు చేసుకోవడం తెలిసిందే. మాధవరం కృష్ణారావు భూములు కబ్జా చేశారని, ఎన్నో అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారని జాగృతి జనం భాటలో భాగంగా మాజీ ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో దీనిపై స్పందించిన తెలంగాణ ప్రభుత్వం విలువైన ఐడీపీఎల్ భూముల కబ్జా ఆరోపణలపై సమగ్ర విచారణకు నిర్ణయం తీసుకుంది. కూకట్‌పల్లిలోని

...మిగతాది 2 లో

## కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కింది

- సర్పంచులకు నిధులు ఎమ్మెల్యేల దయాదాక్షిణ్యాలు కాదు
- రాజ్యాంగం కల్పించిన హక్కు
- ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోవడానికి ఎమ్మెల్యేలు ఎవరు?
- వాళ్ళ ఇంటి సొత్తు కాదు.. వాళ్ళ ఏమన్నా సొంత ఆస్తులు అమ్మి కడుతున్నారా?
- మండిపడ్డ కేటీఆర్




✍ జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 16 :

కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని.. చంపేస్తాం అంటూ బెదిరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సర్పంచులకు నిధులు ఎమ్మెల్యేల దయాదాక్షిణ్యాలు కాదు.. రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోవడానికి ఎమ్మెల్యేలు ఎవరు? అవి వాళ్ళ ఇంటి సొత్తు కాదు.. వాళ్ళు ఏమన్నా సొంత ఆస్తులు అమ్మి కడుతున్నారా అని ప్రశ్నించారు. ఖానాపూర్ నియోజకవర్గంలో ఇటీవల గెలిచిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సత్కరించారు. స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన పలువురు సర్పంచ్‌లకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సొమ్ములు కాంగ్రెస్ ఎమ్మెల్యేల అబ్బ సొత్తు కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి రిజర్వేషన్‌లను 17 శాతానికి తగ్గించిందని అన్నారు. కేంద్రం నుంచి

...మిగతాది 2 లో

## పార్టీ పదవుల భర్తీ స్పీడప్

- టీడీపీ జిల్లా అధ్యక్షులు దాదాపు ఖరారు



✍ జయభేరి, విజయవాడ, డిసెంబర్ 16 :

పార్టీ పదవుల భర్తీని తెలుగుదేశం పార్టీ స్పీడప్ చేసింది. పార్టీ జిల్లా అధ్యక్షులను నియమించేందుకు టీడీపీ అధిష్టానం సిద్ధమైంది. ఇప్పటికే జాబితాను కూడా రెడీ చేసింది. రాష్ట్రంలోని పలు జిల్లాలకు పార్టీ అధ్యక్షులను టీడీపీ అధిష్టానం దాదాపుగా ఖరారు చేసింది. చట్టసభలకు ఎన్నిక కాని వారు, నామినేటెడ్ పోస్టులు దక్కని వారితోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను జిల్లా అధ్యక్షుల బాధ్యతలు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. తిరుపతి జిల్లాకు పనబాక లక్ష్మి, చిత్తూరు జిల్లాకు షణ్ముగం, అన్నమయ్య జిల్లాకు సుగవాసి ప్రసాద్, ప్రకాశం జిల్లాకు ఉగ్ర నరసింహారెడ్డి, అనంతపురం జిల్లాకు కాలవ శ్రీనివాసులు, శ్రీసత్యసాయి జిల్లాకు MS రాజు, నంద్యాల జిల్లాకు ధర్మవరపు సుబ్బారెడ్డి,

...మిగతాది 2 లో

**రైతన్నలారా... ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు..!?**

2 లో



## లేట్ నైట్ పార్టీలు..

- శిల్పా శెట్టి రెస్టారెంట్‌పై పోలీస్ కేసు!

✍ జయభేరి, బెంగళూరు, డిసెంబర్ 16 :

బాలీవుడ్ నటి శిల్పా శెట్టికి చెందిన ప్రముఖ రెస్టారెంట్ 'బాస్టియన్' బెంగళూరులో మరో వివాదంలో చిక్కుకుంది. అనుమతించిన సమయం కంటే ఎక్కువసేపు కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు, అర్ధరాత్రి పార్టీలకు అనుమతించి నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను బెంగళూరు

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## గాంధీజీ ఆదర్శాలను మోడీ ప్రభుత్వం అవమానిస్తోంది

కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ.. కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేశారు. గాంధీజీ ఆదర్శాలను మోడీ ప్రభుత్వం అవమానిస్తోందని మండిపడ్డారు. ప్రధాని మోడీకి రెండు అంశాలు అసలు గిట్టవన్నారు. ఒకటి, గాంధీ ఆలోచనలు.. రెండు, పేదల హక్కులు మోడీకి నచ్చవని ఫైరయ్యారు. గాంధీజీ గ్రామ స్వరాజ్యం ఆలోచనల ప్రతిరూపమే ఉపాధి హామీ పథకమని.. ఈ పథకం గ్రామీణులకు జీవనరేఖ లాంటిది ఆయన పేర్కొన్నారు. ఈ పథకం పేదలకు ఆర్థిక భద్రత కల్పిస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. కాగా, ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త చట్టం తీసుకువచ్చే దిశగా కేంద్రం చర్యలు ముమ్మరం చేసింది. సోమవారం లోక్‌సభలో మూడు కీలక బిల్లులతో పాటు ఉపాధి హామీ స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవక్ మిషన్(గ్రామీణ్)(విబిజి ఆర్ఎఎం జి)2025 పేరిట కొత్త బిల్లును ప్రవేశపెట్టేందుకు సిద్ధమైనప్పటికీ విపక్షాల తీవ్ర వ్యతిరేకత నడుమ వెనక్కి తగ్గింది. అయితే లోక్‌సభ సభ్యులకు నూతన బిల్లు ప్రతులను అందజేసినట్లు సమాచారం.

## అసలు రైతులకు శిక్ష

ఎలా పరిష్కరిస్తారు? యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించకుండా సర్కారు పిల్లిమొగ్గలు వేస్తోందని అన్నారు. మొదట కొన్ని జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలుచేయకుండా మొత్తం రాష్ట్రంలో అమలు చేయాలనుకోవడం అనాలోచిత చర్య. యూరియా ధర కన్నా రైతులకు రవాణా కిరాయి అధిక భారం పడేలా సర్కారు చర్యలు ఉన్నాయి. ఆధార్, పట్టాదార్ పాసుబుక్కు, ఓటీపీ, ఇదంతా ఓ ప్రహసనంగా ఉంది. కేసీఆర్ పాలనలో రాజులా బతికిన రైతు, కాంగ్రెస్ పాలనలో సాగు నుండి పంట అమ్మకాల వరకు అవస్థలు ఎదుర్కొంటున్నాడు. అధికారంలోకి వస్తే ఎకరాకు రూ.15 వేల రైతు భరోసా అన్నారు. దానిని రూ.12 వేలకు కుదించి నాలుగు సార్లు ఎగ్గొట్టారని అన్నారు. కౌలు రైతులకూ రైతు భరోసా అని చెప్పి వారికి మొండి చేయి చూపించారు. ధాన్యం క్వింటాలుకు రూ.500 బోనస్ అన్నారు. దాని జాడనే లేకుండా పోయింది. పాత బకాయిలు ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందో అని రైతులు ఎదురుచూస్తున్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై కక్ష కట్టింది. అందుకే అడుగడుగునా అవాంతరాలు సృష్టిస్తున్నారు. యూరియా పంపిణీ కోసం యాప్ విధానం అమలులోకి తేవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అయన అన్నారు.

## లేట్ నైట్ పార్టీలు..

పోలీసులు ఈ రెస్టారెంట్‌పై ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేశారు. సెయింట్ మార్క్స్ రోడ్‌లో ఉన్న 'బాస్టియన్' రెస్టారెంట్ డిసెంబర్ 11న రాత్రి 1.30 గంటల వరకు కార్యకలాపాలు కొనసాగించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇది పోలీసులు ఇచ్చిన సమయానికంటే ఎక్కువ సేపు నిర్వహించినట్లు సమాచారం. దీంతో కర్ణాటక పోలీస్ చట్టంలోని సెక్షన్ 103 కింద సుమోటో ఫిర్యాదుల ఆధారంగా కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు మేనేజర్‌లు, ఇతర సిబ్బందిపై కేసులు నమోదు అయ్యాయి. 'బాస్టియన్'తో పాటు, రెసిడెన్సీ రోడ్‌లో ఉన్న 'సౌర్ బెర్రీ పబ్' పై కూడా కేసు నమోదు చేశారు. ఈ దర్యాప్తులో భాగంగా పబ్ సిబ్బందితో సహా ఎనిమిది మంది వాంగ్మూలాలను పోలీసులు రికార్డు చేశారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కింది

వచ్చే రూ. 3,500 కోట్ల నిధుల కోసమే కాంగ్రెస్ హడావిడిగా ఎన్నికలు పెట్టిందని తెలిపారు. ఫైనాన్స్ కమిషన్ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే వస్తాయని తెలిపారు. వాటిని ఆపే హక్కు, అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు. ఖానాపూర్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే అని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సర్పంచ్ ఎన్నికల కోసం సీఎం ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఎన్టీఆర్, వైఎస్ఆర్, కేసీఆర్ ఏనాడూ సర్పంచ్ ఎన్నికల ప్రచారం చేయలేదు.. రేవంత్ చేస్తున్నారని విమర్శించారు. విజయోత్సవాల పేరుతో సీఎం రేవంత్ రెడ్డి గ్రామాల్లో పరోక్షంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక గ్రామాలు సంక్షోభంలోకి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## కవిత ఆరోపణలు

రూ. 4 వేల కోట్ల విలువైన ఐడీపీఎల్ భూములపై తెలంగాణ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ప్రభుత్వం నిర్ణయంపై కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు. తాను సీఎం రేవంత్ రెడ్డిని, ప్రభుత్వాన్ని ఐడీపీఎల్ భూములపై విచారణ జరిపించాలని కోరారని ట్విస్ట్ ఇచ్చారు. అన్ని ఆధారాలు ప్రభుత్వానికి ఇచ్చానని, తన కోరిక మేరకు రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించడాన్ని స్వాగతిస్తానన్నారు. ప్రభుత్వ విచారణలోనైనా ఐడీపీఎల్ భూములపై అక్రమాలు, కబ్జాలు చేసింది ఎవరో తేలుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. ఐడీపీఎల్ అనేది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఒక పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ (PSU). ఇది గతంలో దేశంలో ఔషధాల ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించడం తెలిసిందే. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఉన్న ఈ సంస్థకు చెందిన భూములు దశాబ్దాలుగా అనేక వివాదాలకు, కబ్జా ఆరోపణలకు కేంద్రంగా మారాయి. ఈ భూములు మార్కెట్ విలువ పరంగా చాలా విలువైనవిగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థ కావడం, కాలక్రమేణా సంస్థ మూతపడటం లేదా బలహీనపడటం వల్ల ఈ ఖాళీ భూములపై కన్నేసి కొందరు కబ్జాలు చేశారని ఆరోపణలు వస్తున్నాయి. గతంలోనూ ఈ భూముల విషయంపై ఆరోపణలు వచ్చాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయడంతో ఈ భూముల వాస్తవ పరిస్థితి, కబ్జాలు, అందులో ప్రమేయం ఉన్నవారి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## పార్టీ పదవుల భర్తీ స్పీడప్

విజయనగరం జిల్లాకు కిమిడి నాగార్జున, ఏలూరు జిల్లాకు బడేటి చంటి, కాకినాడ జిల్లాకు జోత్యుల నవీన్, బాపట్ల జిల్లాకు సలగల రాజశేఖర్, పల్నాడు జిల్లాకు కొమ్మాలపాటి శ్రీధర్, గుంటూరు జిల్లాకు పిల్లి మాణిక్యాలరావు, ఎన్టీఆర్ జిల్లాకు గద్దె అనురాధ, కృష్ణా జిల్లాకు వీరంకి గురుమూర్తి పేర్లు ఖరారు అయ్యాయి. ఇక పశ్చిమగోదావరి జిల్లాకు రామరాజు, తూర్పుగోదావరి జిల్లాకు వెంకటరమణ చౌదరి, కోనసీమ జిల్లాకు గుత్తుల సాయి, విశాఖ జిల్లాకు చోడే పట్టాభిరామ్, అనకాపల్లి జిల్లాకు బత్తుల తాతబ్బాయ్, కర్నూలు జిల్లా వహీద్, నెల్లూరు జిల్లాకు బీదా రవిచంద్ర, కడప జిల్లాకు భూపేష్ రెడ్డిని ఎంపిక చేసినట్టుగా పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆ సమాచారాన్ని ఎమ్మెల్యేలు, జిల్లా నేతలకు ఇప్పటికే పార్టీ పంపించింది. ఒకటి, రెండు రోజుల్లో టీడీపీ అధిష్టానం అధికారికంగా ప్రకటించనుంది.

## పార్టీ నేతలు గొడవలకు దిగితే కఠిన చర్యలు

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు హెచ్చరిక

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 16:**

పార్టీ నేతలు గొడవలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. వార్డుల పునర్విభజనను బిజెపి పూర్తిగా వ్యతిరేకిస్తోందని అన్నారు. జిహెచ్ ఎంసిలో విలీన ప్రాంతాల జిల్లా బిజెపి అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ముఖ్యనేతలతో భేటీ అయ్యారు. మున్సిపాలిటీల విలీనం, డివిజన్ల పెంపుపై సమావేశంలోచర్చ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..స్థానిక సమస్యలపై కార్యకర్తలు పోరాటం చేయాలని, మనం రాజకీయ వర్కర్స్ అనేది గుర్తించి పనిచేయాలని సూచించారు. బిజెపి మేయర్ పదవిని తప్పని సరిగా గెలవాలని రామచందర్ రావు పేర్కొన్నారు.

# రైతన్నలారా... ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు..!?

- సేంద్రియ ఎరువుల వాడకాన్ని పూర్తిగా మరిచిపోయి భావితరానికి ఏం సమాధానం చెబుదాం..
- రసాయనిక ఎరువులను వాడి మన జీవితాన్ని మనమే నాశనం చేసుకుందామా!?
- 2023, 24 సంవత్సరానికి గాను 400 కోట్ల విలువైన ఆవు పేడ ఎగుమతి అయింది మీకు తెలుసా..!?
- మన సంస్కృతి సాంప్రదాయాలు పాశ్చాత్య దేశాలు కాళ్లు మొక్కి అలవాటు చేసుకుంటుంటే మనం పట్టించుకోవట్లేదు..!?
- వినాశనానికి దారి మనమే వేసుకుంటున్నామా..!?
- సమయం లేదు రైతన్నలారా ఇదే మంచి తరుణం...
- రైతు బంధు వర్మి కంపోస్ట్.... భవిష్యత్ తరానికి ఓ ముద్దులు అన్నం పెట్టేందుకు మీ ముందుకు వస్తోంది....
- తెలంగాణ ఎన్నారై సెల్ ప్రెసిడెంట్ నంగి దేవేందర్ రెడ్డి పిలుపు..
- రైతుబంధు వర్మీ కంపోస్ట్ చైర్మన్ యాసిన్.. సాయిలు...





**కడారి శ్రీనివాస్**
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందితేనే నిజమైన సంక్షేమ అభివృద్ధి జరిగినట్టుగా మన పూర్వీకులు మనకు ఏనాడు నేర్పారు.. ఎద్దు ఏడిస్తే వ్యవసాయం సాగదు అన్న నానుడి ఏనాడు ఈ తరం మరిచిపోయింది. పాడి పరిశ్రమ పూర్తిగా మన తెలుగు రాష్ట్రాల్లో నాశనం దిశగా పరుగులు పెడుతుంటే అదే సౌదీ కువైట్ యు.ఎస్.ఇ లాంటి దేశాలు మాత్రం మన పాడి పరిశ్రమను కళ్ళకు అద్దుకొని ఆవు పేడను కోట్ల రూపాయలు పెట్టి కొనుకుంటున్నారు అంటే మీరు నమ్మగలుగుతారా.. మీరు నమ్మిన నమ్మకపోయినా 2023 24 సంవత్సరానికి గాను 192 మెట్రిక్ టన్నుల ఆవు పేడను మన దేశం నుంచి కువైట్ సౌదీ యూఎ ఈ ఇలాంటి పెద్ద దేశాలకు ఎగుమతి అయ్యింది అని ఎంతమందికి తెలుసు... ఆవు మలమూత్రాలలో ఎంతో శక్తి దాగి ఉందని మన పురాణాలు మన చరిత్రలు ఘోషిస్తున్న మన యువతరం రైతన్నలు అటువైపు ఆలోచించకపోవడం శోషనీయంగా మారుతుంది. నిజానికి రైతులు యూరియా దొరక్కపోతే ప్రభుత్వంపై ఎన్నో శాపనార్థాలు పెట్టి దారులుగా నిలబడి క్యూ లైన్ కట్టి యూరియా బస్తాలను కొనుక్కొని వెళ్లిపోయారు. కానీ అలాంటి రసాయనిక ఎరువులను వాడడం వల్ల మనం తినే ఆహారం పూర్తిగా విషపూరితమైన ఆహారం అని తెలిసిన మన బుద్ధి మన అలవాట్లు మారడం లేదు. కలుషితమైన ఆహారం తింటూ అతి చిన్న వయసులోనే కళ్ళ జబ్బులు, ఆరోగ్య సమస్యలు అనేక తదితర రోగాల బారిన మన యువతరం పడుతుంటే ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నామే కానీ అసలు మూల కారణం ఎక్కడ దాగుందో ఎవరు ఆలోచించరు. ప్రభుత్వాలు ఆ దిశగా పథకాలు రచించారు. వ్యవసాయ శాఖ కలెక్టర్ దగ్గర నుంచి ఎమ్మార్వో వరకు రైతు గురించి ఒక్కరన్న ఆలోచించి ఆ దిశగా రైతు మేలు కోరి ఏ పని కూడా మొదలుపెట్టరు. వాస్తవానికి పురాతనంగా మనం ఆవు పేడను మన పొలంలో వేసుకుంటే ఎంతో దిగుబడి పొందుకొని మంచి పంటను పండించడమే కాకుండా భూమి కూడా రసాయ ఎరువుల భారిన పడకుండా ఎంతో పోషక విలువలతో భూమి కూడా ఉండేది. కానీ నేడు గత కొంతకాలంగా వ్యవసాయం చేసే భూమి మొత్తం రసాయనిక ఎరువులతో నిండి విషపూరితమైన ఆహార పంటలను కోసి అదే ఆహారాన్ని మనం తింటూ మన పిల్లలకి పెడుతున్న ఇంకా సేంద్రియ ఎరువుల వాడకం గురించి ఆలోచన పెరగటం లేదు. ఇక ఇదే విషయంపై తెలంగాణ ఎన్నారై సెల్ ప్రెసిడెంట్ నంగి దేవేందర్ రెడ్డి ఒకింత అసహనాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వాలు బాధ్యతను మరిచిపోతున్నాయి అనే ఆవేదన కలుగుతుంది అంటూ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ భవిష్యత్ తరానికి వ్యవసాయాన్ని నేర్పే విధంగా సేంద్రీయ ఎరువులను వర్మీ కంపోస్టు లను వాడుతూ పంటలను దిగుబడి పెంచుతూ ఆరోగ్యకరమైన ప్రశాంత వాతావరణంలో భవిష్యత్ తరానికి ఆయువు పోస్తే తెలంగాణ సస్య సామలమవుతుంది అంటూ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అలాగే రైతుబంధు వర్మి కంపోస్టు చైర్మన్ యాసిన్ మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతులకు పింఛన్లు ఇచ్చి పూర్తిగా చేతులు దులుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం తలుచుకుంటే పింఛన్లు ఇస్తూనే వారికి దూడలను ఆవులను పింఛన్లు తీసుకునే వారికి అందజేస్తే దానివల్ల గ్రామాల్లో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతూ వ్యవసాయాన్ని కూడా మంచి పోషక విలువలు కూడిన వనరులు సమకూరుతాయని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు..

**నిజానికి గల్ఫ్ లాంటి దేశాల్లో సౌదీ యూఏఈ కువై లాంటి దేశాల్లో ఆవు పేడకు చాలా గిరాకీ ఉంది. ఆ దిశగా 2023, 24 సంవత్సరానికి గాను 400 కోట్ల ఎగుమతులు మన దేశం నుంచి వెళ్లాయి అంటే ఇంతకంటే దారిద్రం ఇంకోటి ఉందా..!? రైతుబంధు వర్మీ కంపోస్ట్.. అన్ని రకాల ఆకు కాయగూరల పండ్ల వ్యవసాయ పంటలకు అనువైన ఔషధ గుణం కలిగిన ది అంటూ వ్యాసిన్ కంపోస్ట్ గురించి అనేక వివరాలను వెల్లడించారు. వర్మీ కంపోస్టు ఎలా వాడాలి అంటే వ్యవసాయ పంటలకు మూడు పంటలకు సరిపడా వర్మీ కంపోస్టును వాడడం ద్వారా భూమి పూర్తిగా కలుషితమైపోయిన దశ నుంచి పోషక విలువలతో కూడిన భూమిగా మారుతుందని జయభేరి న్యూస్ తో ఆయన పంచుకున్నారు. అంటే రసాయనిక ఎరువులతో మన భూమిని మొత్తం పూర్తిగా నాశనం చేశామని చెప్పకనే ఇక్కడ మనకు అర్థమవుతుంది..**

### వర్మీ కంపోస్టును ఎక్కడెక్కడ వాడుకోవాలి..

రైతుబంధు వర్మి కంపోస్ట్ భూతల్లి సారాన్ని కాపాడుతూ భావితరానికి బంగారు బాట పరిచే సాధనం. దీనిని ఆకుకూరలు కాయగూరలు పలు రకాలైనటువంటి పూల మొక్కల పెంపకం మరియు అన్ని రకాలైనటువంటి వ్యవసాయ పంటలకు రైతుబంధు వర్మి కంపోస్టును వాడుకోవచ్చని దీని ద్వారా లాభదాయకమైన ఆరోగ్యకరమైన పంటలను పండించుకొని భావితరానికి ఆయుష్షును అందించే గొప్ప బాధ్యతను మనం తీసుకోవచ్చని రైతు బంధు యాసీన్ వివరించారు...
రైతు బంధు వర్మి కంపోస్ట్ నిజానికి పలు రకాలైన ఔషధ లతో తయారు చేస్తూ మన హైదరాబాదు ఉప్పల్ పరిసర ప్రాంతాన్నించే తెలంగాణకు మొత్తం అందించాలని ఒక సంకల్పానికి దిగారు రైతుబంధు యాసీన్.. ఈ సందర్భంగా తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు భూతల్లికి రైతుకు బంధువుగా మారి బూతల్లి సారాన్ని పెంచే దిశగా నా జీవితాన్ని అంకితం చేస్తానని ఆయన జయభేరి న్యూస్ తో పంచుకున్నారు. రైతుబంధు వర్మీ కంపోస్ట్ వాడకం ద్వారా అనేక రకాలైనటువంటి లాభాలతో పాటు భూతల్లి సారాన్ని కాపాడి భావితరాలకు భవిష్యత్తును అందించే ఒక ప్రత్యేకమైన సాధనం. ఇది ఈ ఒక్కరి వల్ల సాధ్యం కాదు. ప్రతి ఒక్కరూ వ్యవసాయం చేసేవాళ్లు మొక్కలను పెంచే వాళ్ళు ఆకుకూరలు పండించే వాళ్ళు పూల మొక్కలను తోటలను తమ తమ ఫామ్ అవుతులలో అనేక రకాలైనటువంటి పండ్ల మొక్కలను నాటే ప్రతివారు చేయి చేయి కలిపి రసాయనిక ఎరువులను దూరం చేస్తూ వర్మి కంపోస్టు వాడుతూ ఆరోగ్యకరమైన పంటలను పండించుకోవాలి. రైతుబంధు వర్మీ కంపోస్ట్ 100 కి 100% పూర్తిగా సహజమైన పోషక విలువలతో తయారు చేయబడిన వర్మీ కంపోస్ట్ దీని ద్వారా ఎన్నో లాభదాయకమైన పంటలు దిగుబడిని పొందుకువచ్చని రైతుబంధు యాసిన్ వివరించారు.. ఇక ఈ సందర్భంగా తెలంగాణ ఎన్నారై సెల్ ప్రెసిడెంట్ నంగి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నిజానికి రైతుబంధు వర్మీ కంపోస్ట్ తెలంగాణ మొత్తం రైతులు అందరూ కాకుండా ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచుకునే వాళ్ళు పూల చెట్లు పెంచుకునే వాళ్ళు కాయగూరలు పండించే వాళ్ళు పళ్ళు పండించే వాళ్ళు ప్రతి ఒక్కరు రైతుబంధు వర్మీ కంపోస్టును వాడాలని ఆశ భవాని వ్యక్తం చేశారు. అలాగే ఈ అతి పెద్ద పనిని తమ గ్రామం నుంచి మండలానికి తద్వారా జిల్లా స్థాయికి తీసుకు వెళ్తానని భూతల్లి సారాన్ని పెంచి రసాయనిక ఎరువులను దూరం చేస్తూ పురాతన పద్ధతుల ద్వారా భవిష్యత్ తరానికి ఒక మంచి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఇవ్వడమే కాకుండా మనం కలుషిత ఆహారం విషపూరితమైన ఆహారం తినకుండా వర్మీ కంపోస్టు ద్వారా ఆరోగ్యకరమైన పంటలను మనం తింటూ ఆరోగ్యాన్ని పదిమందికి పంచే ఈ కార్యక్రమంలో కచ్చితంగా నా వంతు బాధ్యతలు నిర్వహిస్తానని శబదం చేశారు. ఈ కార్యక్రమంలో జయభేరి న్యూస్ సీనియర్ ఎడిటర్ కడారి శ్రీనివాస్ తో పాటు ఎన్ఆర్ఐ సెల్ ప్రెసిడెంట్ నంగి దేవేందర్ రెడ్డి మరియు రైతుబంధు యాసీన్ మరియు సాయిలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సాహితీ ప్రపంచంలో వారు..

"తెలుగు సాహితీ, సినిమా ప్రపంచానికి "ఆరుద్ర"గా కలం పేరుతో సుపరిచితులైన శ్రీ భాగవతుల సదాశివ శంకరశాస్త్రి శతజయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళిగా స్మారక తపాల బిళ్ళను విడుదల చేయడం ఆనందదాయకం అన్నారు. చొరవ తీసుకుని ఆరుద్రకు సముచిత గౌరవాన్ని కల్పించిన పోస్టల్ విభాగానికి అభినందనలు తెలిపారు. ఆరుద్ర గ్రంథాలయాలపై చూపిన మక్కువను వెంకయ్య నాయుడు ప్రస్తావిస్తూ గ్రంథాలయాలను సమాజంలో వెలుగునిచ్చే జాగృత జ్యోతులుగా అభివర్ణించారు. "గ్రంథాలయం ఒక సజీవ మూర్తి. ఒక చైతన్య స్రవంతి. మన చరిత్రలో, సంస్కృతిలో, జాతీయ సంపదలో ఒక ముఖ్య భాగంగా గ్రంథాలయాలు విలసిల్లాయి. స్వరాజ్య ఉద్యమ కాలంలో ప్రజలను మేల్కొలిపే జాగృత జ్యోతులుగా వెలుగొందాయి." అని చెప్పారు. మెదడును చైతన్యం చేయడానికి పుస్తకాలు అత్యంత ముఖ్యమైనవని, పిల్లలకు పుస్తక పఠనం అలవాటు చేయాలని సూచించారు. "ప్రతి పల్లెకూ గ్రంథాలయం, ప్రతి ఇంటికి స్వచ్ఛాలయం (శౌచాలయం) నినాదం కావాలి" అని ఆకాంక్షించారు. ఆరుద్ర "సమగ్రాంధ్ర సాహిత్యం" తెలుగు సాహితీ చరిత్రకు దిశను, దశను చూపెట్టిందని వెంకయ్యనాయుడుఅన్నారు. "కూనలమ్మ పదాలు" సరదాగా ఉంటే, "త్వమేవాహం" లోతైన సాహితీ దర్శనంగా ఉంటుందని,ఒకే వ్యక్తి ఇన్ని రకాలుగా రచన చేయడం అరుదైన అంశమని అన్నారు. ఆరుద్ర కలం నుంచి జాలువారిన "శ్రీరామ నామాలు శతకోటి..." వంటి భక్తి గీతాల్లోని పరిశోధనాత్మకత విలక్షణమైనదని, అర్థవంతమైనదని అన్నారు."మానవుడే మహనీయుడు," "వేదంలా ప్రవహించే గోదావరి" వంటి స్ఫూర్తిదాయక పాటలను అందించిన ఆరుద్ర గారిని ఉదహరిస్తూ, సినిమా మాధ్యమాన్ని కేవలం వినోద సాధనంగా కాకుండా... స్ఫూర్తిని పంచే సాధనంగానూ మలచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీదా ఉందని హితవు పలికారు. ఆరుద్ర సాహితీ, పరిశోధనా తృష్ణ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమైనదని, యువతరం తెలుగు భాష పరిరక్షణ, పరివ్యాప్తి కోసం నడుం బిగించాలని వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. "భాష ఎంత ముఖ్యమో భావం కూడా అంతే ముఖ్యం. ఈ విషయంలో ఆరుద్ర ఆదర్శప్రాయులు. సాహిత్యాన్ని బతికించడం కోసం ఆరుద్ర తన జీవితాన్నే అంకితం చేశారు.వారికి తోడుగా నిలిచిన వారి రామలక్ష్మి స్మృతికి ఈ సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను. కవయిత్రిగా తెలుగు సాహితీ ప్రపంచంలో రామలక్ష్మి ముద్ర ప్రస్ఫుటం. కలం పేరును "రామలక్ష్మి ఆరుద్ర"గా ప్రచురించి... జీవిత భాగస్వామినే గాక సాహితీ భాగస్వామిని అని సగర్వంగా ప్రకటించారు. ఆరుద్ర తినడానికి తిండిలేక నీళ్లు తాగి గడిపిన సందర్భాలు ఉన్నాయి గానీ... రాయలేనని ఆగిపోయిన సందర్భం మచ్చుకు ఒక్కటీ కూడా లేదన్నారు. నడయాడే విజ్ఞాన సర్వస్వంగా, మాట్లాడే గ్రంథాలయంగా పేరు పొందిన ఆరుద్ర సాహితీ, పరిశోధనా తృష్ణ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమైనదని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

## నేడు మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు 730 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు



- పోలింగ్,కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**జయభేరి, రాజన్న సిరిసిల్ల:**

నేడు మూడో విడత పోలింగ్ లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పోలింగ్, ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా 730 పోలీస్ సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈసందర్భంగా ముస్తాబద్ , ఎల్లారెడ్డిపేట, గంబిరావుపేట పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎన్నికల విధులపై దిశానిర్దేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకం గా మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రూట్ మొబైల్స్: 33 జోనల్ టీమ్స్ : 06 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో), క్విక్ రియాక్షన్ టీమ్స్ : 04 ,స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 ఏర్పాటు చేసి మొత్తం 730 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని,రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద, రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.

# యాదగిరిగుట్టలో ఘనంగా ధనుర్మాస వేడుకలు

**జయభేరి, యాదగిరిగుట్ట:**

భక్తుల కొంగు బంగారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం ధనుర్మాస వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం నుంచి జనవరి 14వ తేదీ వరకు ఈ వేడుకలను నిర్వహించనున్నారు. గోదాదేవి అమ్మవారు శ్రీరంగనాథుని కొలుస్తూ నెల రోజులపాటు నిర్వహించే పాశుర పఠనాలను ఆలయ అర్చకులు, పారాయణీకులు ప్రత్యేకంగా జరిపిస్తారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 4.30 నుంచి 5 గంటల వరకు శ్రీస్వామి వారి ఆలయ ముఖ మండపంపై ఉత్తర భాగంలోని హాల్‌లో గోదాదేవి అమ్మవారిని వేంచేపు చేసి తిరుప్పావై కార్యక్రమం నిర్వహిస్తారు. దీంతోపాటు మార్గళి నివేదన వంటి వేడుకలు జరుగనున్నాయి.



ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఆలయ నిత్య కైంకర్యాల సమయాల్లో మార్పులు చేశారు. మంగళవారం నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు వేకువజామున 3.30 గంటలకు ఆలయాన్ని తెరిచి స్వామివారిని మేల్కొలిపి సుప్రభాతం నిర్వహిస్తారు. అనంతరం 4 గంటల నుంచి 4.30 గంటల వరకు తిరువారాధన, 4.30 నుంచి 5 గంటల వరకు తిరుప్పావై సేవాకాలం జరిపిస్తారు. 5 నుంచి 6 గంటల వరకు నివేదన, చాత్మర, 6 నుంచి 7 గంటల వరకు నిజాభిషేకం, 7 నుంచి 7.45 గంటల వరకు సహస్రనామార్చన, ఉదయం 7.45 నుంచి స్వామివారి సర్వదర్శనాలు ప్రారంభిస్తారు. ధనుర్మాసోత్సవాలలో భాగంగా జనవరి 14న రాత్రి 7 గంటలకు గోదాదేవి కల్యాణం, 15న ఉదయం 11.30 గంటలకు ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహిస్తారు.

**ఘనంగా లక్షపుష్పార్చన**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా శాస్త్రోక్తంగా లక్ష పుష్పార్చన నిర్వహించారు. సోమవారం స్వామి, అమ్మవార్ల సహస్ర నామ పఠనంతో అర్చక బృందం, వేద పం డితులు వివిధ రకాల పూలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు. స్వయంభూ ప్రధానాలయ ముఖ మం డపంలో ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో దివ్యమనోహరంగా అలంకరించి ప్రత్యేక వేదిక పై తీర్చిదిద్దారు.

అర్చక బృందం, వేద పండితులు స్వామి, అమ్మవార్ల సహస్ర నామ పఠనంతో వివిధ రకాల పూలతో పాంచరాత్రగమశాస్త్ర ప్రకారం సుమారు రెండు గంటల పాటు లక్షపుష్పార్చన చేశారు. తెల్లవారు జామునే ఆలయం తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వయంభూ నరసింహస్వామి వారిని మేల్కొలిపారు. తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. శ్రీస్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, శ్రీఆంజనేయస్వామి వారికి సహస్ర నామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవమూర్తుల పాదాల వద్ద 108 బంగారు పుష్పాల ఉంచి అష్టోత్తర నామాలు పఠిస్తూ అర్చించారు. సాయంత్రం వేళలో శ్రీస్వామి వారికి తిరువీధి సేవ, దర్బార్ సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. రాత్రి వేళలో శ్రీస్వామివారి తిరువారాధన చేపట్టి, స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, శ్రీఆంజనేయ స్వామివారికి సహస్రనామార్చన జరిపారు. ప్రధానాలయ మొదటి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవమూర్తులను ద్వివ మనోహరంగా అలంకరించి కల్యాణోత్సవ సేవను జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వెంచేపు చేసి కల్యాణతంతు నిర్వహించారు. పాతగుట్ట స్వామి వారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. ఉద యం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. అన్ని విభాగాలను కలుపుకుని స్వామివారి ఖజానాకు రూ.20,88,907 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఈవో వెంకట్రావు తెలిపారు.

# బాబోయ్.. కాపాడండి..

- యాదగిరిగుట్టలో రెచ్చిపోతున్న కోతులు.. కుక్కలు
- వణికిపోతున్న మండల ప్రజలు.. నివారించాలంటూ వేడుకోలు

**జయభేరి, యాదగిరిగుట్ట:**



యాదగిరిగుట్ట పట్టణంతో పాటు మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో కోతులు, కుక్కలు రెచ్చిపోతున్నాయి. కుక్కలు,కోతులు గుంపులు, గుంపులుగా తిరుగుతూ మనుషులపైకి దాడి చేస్తున్నాయి.ఒకవైపు కోతులు, మరో వైపు కుక్కలతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి దాపురించింది. వీధుల్లో కుక్కలు గుంపులుగా తిరుగుతూ దారిన వెళ్లే వాహనదారులు, పాదచారులపై దాడులు చేస్తున్నాయి.దీంతో ప్రజలు ప్రయాణించాలంటే భయాందోళనకు గురవుతున్నారు. ఇక యాదగిరిగుట్ట పట్టణంతో పాటు పలు గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. మూకుమ్మడిగా ఇళ్లపై దాడులు చేస్తూ ఏది దొరికితే అది తీసుకెళ్లడమే కాకుండా మనుషులపై దాడులు చేస్తున్నాయి.కాలనీల్లో ప్రజలు ఏది తీసుకెళ్లినా వారిపై దాడిచేసి లాక్కెళ్లుతున్నాయి. గతంలో ఈ విషయంపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. మనుషులపై దాడులు చేసి ప్రాణాలు తీస్తున్న కోతులు, కుక్కల నుంచి తమను రక్షించాలని,మున్సిపల్, గ్రామపంచాయతీల అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.






**తూతూ మంత్రంగా చర్యలు**

కోతులు,కుక్కల బెడదపై అధికారులు గతంలో ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా తూతూ మంత్రంగా చర్యలు తీసుకున్నారే తప్పా శాశ్వత పరిష్కారం చూపడం లేదు. ఫిర్యాదు చేసినప్పుడు మాత్రమే కొన్నింటిని తీసుకెళ్లి వేరే చోట వదిలి పెడుతున్నారు. మళ్లీ యథావిధిగా కొనసాగుతుంది. ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం చూపకపోతే మున్సిపల్ కార్యాలయాలను ముట్టడిస్తాం.

**శివ ప్రసాద్,**
**స్థానికుడు, యాదగిరిగుట్ట**



**ఇతర ప్రాంతాల్లో పట్టుకొచ్చిన ఇక్కడ**

కోతులు, కుక్కలను నివారించే పని కూడా అధికారులకు వ్యాపారమైంది. కోతులు, కుక్కలను ఇక్కడ పట్టుకొని వేరే చోట వదులుతున్నారు. అంతేకాకుండా ఇతర ప్రాంతాల్లో పట్టుకొచ్చిన కోతులు, కుక్కలను ఇక్కడ వదిలిపెడుతున్నారు. కోతులను, కుక్కలను పట్టుకునే వారికి పని అప్పగించే అధికారులకు ఇదో పెద్ద వ్యాపారంగా మారింది.

**ఎడవెల్లి పర్వతాలు,**
**స్థానికుడు, మైలార్ గూడెం**



**ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం చూపకపోతే..**


యాదగిరిగుట్ట మండల వ్యాప్తంగా కోతులు,కుక్కలను కట్టడి చేయకపోతే కష్టమేనని, మనుషుల ప్రాణాలకు గ్యారంటీ ఉండే పరిస్థితి లేదని, ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం చూపకపోతే గ్రామపంచాయతీ కార్యాలయాలను ముట్టడిస్తాం.

**సిసా వెంకటేష్ గౌడ్,**
**స్థానికుడు, వంగపల్లి**

# తెలంగాణ టెట్ 2026 పరీక్షల షెడ్యూల్ విడుదల

- జనవరి 3వ తేదీ నుంచి జనవరి 20వ తేదీ వరకు పరీక్షలు

**జయభేరి, హైదరాబాద్ డిసెంబర్ 16:**




;తెలంగాణ టెట్ 2026 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. జనవరి 3వ తేదీ నుంచి జనవరి 20వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. సీబీటీ విధానం ద్వారా ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు.మొత్తం 9 రోజుల్లో 15 సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. అభ్యర్థులు ఎక్కువగా ఉండటంతో ప్రతిరోజూ రెండు సెషన్ల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నారు.మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఆన్‌లైన్‌లో జరిగే ఈ పరీక్షలకు అభ్యర్థులు ముందుగానే హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని, పరీక్షా కేంద్రాలకు సరైన సమయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు.



# భవనం పైనుంచి కూతురిని విసిరేసిన తల్లి

**జయభేరి, మేడ్చల్:**

మల్కాజ్ గిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని వసంతపురి కాలనీలో దారుణ ఘటన జరిగింది. ఏడు సంవత్సరాల చిన్నారి షారోని మేరి ని కన్న తల్లి మోనాలిసా మూడో అంతస్తు బిల్డింగ్ పైనుంచి పడవేసింది. చిన్నారి తీవ్ర గాయాలతో గాంధీ హాస్పిటల్ తరలించారు. చికిత్స పొందుతూ కొద్ది గంటల్లోనే చిన్నారి మృతి చెందింది. మల్కాజ్గిరి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పల్లె పల్లెలో గులాబీ ప్రభంజనం

- నాగులపల్లి సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డిని అభినందించిన కేటీఆర్



**జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 16 :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గులాబీ పార్టీ ప్రభంజనం సృష్టించిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళవారం తెలంగాణ భవన్ లో నూతనంగా గెలుపొందిన నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ నియోజకవర్గము నుండి భారీ ఎత్తున బి ఆర్ ఎస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామ సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డిని కేటీఆర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉండి అభివృద్ధి పనులు పూర్తి చేసి మంచి పేరు ప్రతిష్టలు పొందాలని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందనికేటీఆర్ పేర్కొన్నారు.

# సాజిద్ హైదరాబాద్ వాసే

**జయభేరి, హైదరాబాద్:**

ఆస్ట్రేలియా కాల్పుల ఘటన నిందితుడు సాజిద్పై తెలంగాణ డీజీపీ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. సాజిద్ అక్రమ్ హైదరాబాద్ వాడేనని తెలిపింది. బీకామ్ చదివిన సాజిద్ 27 ఏళ్ల క్రితం ఆస్ట్రేలియా వెళ్లాడు. యూరోపియన్ యువతి వెనెరా గ్రోసోను సాజిద్ వివాహం చేసుకున్నాడు. ఆస్ట్రేలియాకు వలస వెళ్లాక సాజిద్ భారత్కు 6 సార్లు వచ్చాడు. సాజిద్కు నవీద్ అనే కుమారుడితో పాటు కుమార్తె ఉందని తెలిపింది.



# సానుకూలంగా స్పందించిన మంత్రి

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని బొడుప్పల్ కి తరలించవద్దు అని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని Dr BR Ambedkar సచివాలయంలో కలిసి వినతి పత్రం అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. అలాగే కాప్రా సబ్ రిజిస్టర్ కార్యాలయం నూతన భవనం ఏర్పాటు చేయాలని మంత్రిని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ , బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మా తరపున పోరాడాలని మాల సంఘాల జేఏసీ విజ్ఞప్తి



**జయభేరి, ఉప్పల్ :**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చట్టం తీసుకొని వచ్చి ఎస్సీలలోని 59 కులాలు ఉండగా 58 కులాలకు పూర్తిగా అన్యాయం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని వెంటనే అన్ని కులాలకు సమన్యాయం చేసే విధంగా ఎస్సీ వర్గీకరణ సవరణ చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని.. తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చేస్తున్న ధర్మ పోరాటానికి తమ పూర్తిగా మద్దతు తెలిపాలని.. తెలంగాణ రాష్ట్రంలో మాల జాతి అంతరించిపోకుండా చూడాలని. తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డికి తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను ముఖ్యంగా మాల విద్యార్థులకు, మాల నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని తెలంగాణ అసెంబ్లీలో మా తరపున పోరాడాలని మాల సంఘాల జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్.. గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల JAC చైర్మన్ బేరా బాలకిషన్ (బాలన్న)... ఉప్పల్ నియోజకవర్గం మాల సంగాల జేఏసీ నాయకులు మాస శేఖర్, బత్తుల రమేష్, బత్తుల దిలీ,. అలక నరసింహారావు, సఖి గంగాధర్ రావు, మాల సంఘాల ఉప్పల్ నియోజకవర్గం నాయకులు ఎం శేఖర్, పి ప్రసాద్ రావు, ఎం శ్రీనివాస్, ఎం రఘువరన్, ఏ వీర, ఎన్ రాంబాబు, బి అర్జున్, కే రాములు, డి పురుషోత్తం పాల్గొన్నారు.

# నారసింహుడికి అగ్గిపెట్టెలో పట్టే బంగారు చీర



**జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 16:**

శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి ఓ భక్తుడు అగ్గిపెట్టెలో పట్టే బంగారు చీరను బహుకరించాడు. సిరిసిల్లకు చెందిన చేనేత కళాకారుడు నల్ల విజయ్ రెండు గ్రాముల బంగారు చీరను అగ్గిపెట్టెలో ఇమిడేలా పెట్టి మంగళవారం ఆలయానికి సమర్పించారు. దాదాపు 5:30 మీటర్ల పొడవు, 48 ఇంచుల వెడల్పుతో 2 గ్రాముల బంగారంతో ప్రత్యేకంగా చీరను తయారు చేయించి.. అగ్గిపెట్టెలో పెట్టి ఆలయానికి అందించారు. ఆలయ ఏఈవో గజవెల్లి రఘు,ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్రాచార్యులకు సమర్పించారు. అనంతరం గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# జేతురం తండా సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్



**జయభేరి, తుర్కపల్లి, డిసెంబర్ 16:**

తుర్కపల్లి మండల కేంద్రంలోని జేతురం తండా నూతన సర్పంచిగా ఎన్నికైనటువంటి భూక్య సంతోష్ నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక యువ నాయకుడు స్వశక్తితో స్వజ్ఞానంతో ఎన్నో కష్టాలను ఎదుర్కొని జ్యోతిరంతండ గ్రామంలో 120 ఓట్ల మెజార్టీతో ప్రజలు యువ నాయకునికి పట్టం కట్టారు, భవిష్యత్తులో నేటి యువతరానికి మీరు ఆదర్శమని అన్నాడు. ప్రజలకు మంచి చేయాలన్న సద్దేశంతో మీరు తీసుకున్న నిర్ణయాన్ని గ్రామ ప్రజలు సంతోషిస్తున్నారు మీ ఆధ్వర్యంలో గ్రామం అభివృద్ధి చెందుతుందని విశ్వసించారు, ముఖ్యంగా పిల్లల విద్యపై దృష్టి పెడతానని అన్నాడు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, మాజీ ఎంపీటీసీ పచ్చనాయక్, జైపాల్ నాయక్, శ్రీకాంత్ నాయక్, నవీన్, రాజ్ కుమార్, శ్రీకాంత్, బొమ్మలరామారం మండలానికి చెందిన యువకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ చట్టంపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించాలి

- ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదల పొట్టకొట్టొద్దు
- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి డిమాండ్




జయభేరి, పరవాడ:

ఎన్నో పోరాటాల ఫలితంగా దేశంలో రెక్కాడితే గాని డొక్కాడని పేదల కోసం, గ్రామీణ ప్రాంత నిరుద్యోగాన్ని ఎదుర్కొనేందుకు వ్యవసాయ కూలీలకు కనీస ఉపాదిని గ్యారెంటీ చేయడానికి 2005లో వామపక్షాల ఉద్యమంతో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ చట్టాన్ని ఒక సాధారణ సంక్షేమ పథకంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలందరూ ప్రతిఘటించాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు . నేటి వ్యవసాయ సంక్షోభంలో కనీసం 200 పని దినాలు కల్పించాలని, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని గని శెట్టి అన్నారు. మంగళవారం పరవాడలో నిరసన కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన సవరణ బిల్లు, పేరు మార్చడానికి మాత్రమే ఉద్దేశించింది కాదు. పూజ్యభాపు గ్రామీణ రోజ్ మర్ యోజన పేరుతో చేసిన సవరణ చాలా ప్రమాదకరమైంది. ఉద్దేశపూర్వకంగా మహాత్మా గాంధీ పేరు తొలగించడమే కాకుండా దీని ప్రకారం చట్టం కాస్త పథకంగా మారుతుంది. పథకం అనేది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుంది గని శెట్టి అన్నారు.ఇప్పటి వరకు గ్రామీణ పేదలు అనుభవిస్తున్న ఉపాదిహామీ చట్టం కల్పించిన హక్కు రద్దవుతుంది. 100 రోజుల పనిదినాన్ని 125 రోజుల పనిదినాలుగా పెంచుతూ చేసిన నిర్ణయం హర్షనీయమే అయినప్పటికీ, ఈ పథకం ఎత్తివేయడానికి బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమే ఇది. ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో కుటుంటానికి 100 రోజులు పని దినాలు గ్యారెంటీగా కల్పించాల్సి ఉండగా ఇప్పటి వరకు సగటున 50 పని దినాలు కూడా కల్పించలేదు గని శెట్టి అన్నారు . చట్ట ప్రకారం పనికల్పించని రోజులకు నిరుద్యోగ బృతి ఇవ్వాలని మోడీ ప్రభుత్వం దీనిని ఎక్కడా అమలు జరపలేదు. భూస్వాములు, పెత్తందార్ల ఒత్తిళ్ళకు లొంగి క్రమంగా ఈ చట్టాన్ని నీరు గార్చేందుకు పథకంగా పేరు మారుస్తున్నది.కోట్లాది మంది పేదలకు సంబంధించిన ఈ పథకాన్ని ఒకేసారి ఎత్తివేస్తే పెద్ద ఎత్తున తిరుగుబాటు వస్తుందని, అంచెలంచెలుగా ఎత్తివేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రపన్నుతుంది. అందులో భాగంగా కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీకి ఉద్దేశపూర్వకంగానే ప్రతి సంవత్సరం కేటాయింపులు తగ్గించి వేస్తున్నారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం పని కోరిన ప్రతి ఒక్కరికీ 15 రోజుల లోగా పని కల్పించకపోతే నిరుద్యోగ భ తి ఇవ్వాలి. ఈ బాధ్యత నుంచి తప్పించుకోవడానికి జాబు కార్డులను అధిక సంఖ్యలో రద్దు చేస్తున్నారు. అలాగే చట్టంలో పేర్కొన్నట్లు పని ప్రదేశంలో కల్పించాల్సిన సౌకర్యాలను ఎత్తివేస్తున్నారు. ఇప్పటి వరకు హక్కుగా ఉన్న ఈ చట్టం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరకడమేగాకుండా వ్యవసాయ వేతనాల స్థిరీకరణకు కూడా కొంత వరకు తోడ్పడింది. వలసలు కొంత వరకు అరికట్టబడ్డాయి. పట్టణాలకు కూడా ఈ పథకాన్ని విస్తరించాలని వామపక్షాలు డిమాండ్ చేస్తుండగా ఉన్న పదకాన్ని నీరుగార్చడం క్షంతవ్యం కాదు. ఉపాధిహామీ పథకాన్ని ఎత్తివేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుటిలయత్నాలను ఉపాధి హామీ కార్మికులు వ్యతిరేకించాలని గని శెట్టి కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే పోతి నాయుడు, ముత్యాలు, చిరంజీవి, రామ్ నాయుడు, వెంక నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## సమరసత సేవా ఫౌండేషన్ ధనుర్మాస లో మేలుకొలుపు కార్యక్రమం

జయభేరి, పరవాడ:

పరవాడ మండలం నాయుడుపాలెం, వాడచీపురుపల్లి గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక, శ్రీ సీతారాముల దేవాలయం కేంద్రంగా ధనుర్మాసం సందర్భంగా మొదటి రోజు మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు అన్ని గ్రామాల్లో దేవాలయ కేంద్రంగా మేలుకొలుపు కార్యక్రమం గ్రామ పెద్దలు దేవాలయం కమిటీ సభ్యులు గ్రామాలలో భక్తులందరూ పాల్గొని భగవంతుని పల్లకిలో ఊరేగిస్తే భగవంతుడు హరినామ స్మరణ చేస్తే వీధి లో ఊరోగిస్తూ ప్రతి కుటుంబాన్ని మేలుకొలుపుతూ భగవంతుడే తమ దగ్గరికి వచ్చినట్టుగా భక్తులందరూ దర్శనం చేసుకొన్నారు.ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ భగవంతుడి నామం చేయడం వల్ల మనుషుల్లో అనేక రోగాలు నయమవుతాయిని . భక్తుల్లో మంచి పరివర్తన సమాజ పట్ల గౌరవం భగవంతుడుపై భక్తిశ్రద్ధలు ఏర్పడతాయని ఈ మేలుకొలుపులు కార్యక్రమం వలన గ్రామాల్లో ప్రజల్లో చైతన్యం పెరిగి కలిసికట్టుగా అందరు కలిసి పని చేస్తే ఏపనినైనా చేయగలమని భావన కలుగుతుందని అన్నారు. ప్రతీ గ్రామంలో మేలుకొలుపు వల్ల పండగ వాతావరణం రావాలని అన్ని గ్రామాల్లో జరిగే విధంగా గ్రామ ప్రజలు పెద్దలు భజన గురువులు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామం ధార్మిక జట్టు సభ్యులు అందరూ కలిసి ఆలోచన చేసి దేవాలయం కేంద్రంగా జరిగే విధంగా చూడాలని భక్తులను ఈ సందర్భంగా వారు కోరారు. ఈకార్యక్రమంలో ధార్మిక జట్టు సభ్యులు, గ్రామ పూజారులు కూంద్రపు అప్పలనాయుడు ఆర్ టి సి, కూంద్రపు ముత్యాలు నాయుడు, మాతృమూర్తులు, పెద్దలు, యువకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో బరిలో నిలబడతాం

- కదం కదం కట్టి జనసేనకు జై కొడదాం
- ఒక్క అడుగు జనసేన వైపు
- షాద్ నగర్ జనసేన పార్టీ నాయకులు రాజు నాయక్, అష్రఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ ఐడి కార్డుల పంపిణీ
- షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన కార్యకర్తలతో త్వరలో సమావేశాలు ఏర్పాటు చేస్తాం
- జనసేన పార్టీ నాయకులు జరుపుల రాజు నాయక్ ఎం.డి అషఫ్



జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 16 :

జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలకు సభ్యత్వ నమోదు ఐడి కార్డులను పంపిణీ చేసిన పార్టీ నాయకులు జరుపుల రాజు నాయక్ ఎం.డి అశ్రఫ్. ఈ సందర్భంగా రాజు నాయక్ , అష్రఫ్ మాట్లాడుతూ; షాద్నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా త్వరలో వచ్చే జడ్పిటిసి ఎంపిటిసి స్థానాలలో జనసేన పార్టీ నాయకులం బరిలో దిగుతామని అన్నారు. పల్లె పల్లెలో జనసేన కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన పార్టీని బలోపేతం చేయడమే ముఖ్య లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. మెగా అభిమానులు అందరూ ఏకతాటిగా సమన్వయంతో కలిసిమెలిసి పనిచేసి గెలుపే లక్ష్యంగా ఎన్నికల్లో బరిలోకి నిలబడతామని అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం లోని 6 మండలాలలో ప్రతి మండలానికి ఐదు మంది వాలంటీర్లు ప్రతి గ్రామానికి ముగ్గురు వాలంటీర్లను నియమించి ప్రతి పల్లెలో ప్రతి ఒక్క మెగా ఫ్యాన్స్ అభిమాని కదం కదం కట్టి జనసేనకు జై కొట్టి సత్తా చాటాలని జన సైనికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీను, రామకృష్ణ, కొర్ర శంకర్ నాయక్ ,యాదగిరి, సామ శివ , శ్రీక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు..

## తండాలో ఎగిరిన గులాబీ జెండా..

- జనసేవకుడు రాత్లవత్ భాస్కర్ నాయక్
- తండాలో గులాబీ జెండా ఎగరడం గర్వకారణం
- పోల్కొనిగుట్ట తండా గ్రామ సర్పంచ్ రాత్లావత్ భాస్కర్ నాయక్ కు అభినందనలు తెలిపిన కేటీఆర్
- గ్రామాన్ని అభివృద్ధి చేసి మంచి పేరు ప్రతిష్టలు పొందాలన్న కేటీఆర్
- బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అన్ని విధాలుగా అండగా ఉంటానన్న కేటీఆర్



జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 16 :

పంచాయతీ ఎన్నికలలో ఎక్కడ చూసినా గులాబీ జెండాలు రెపరెపలాడుతున్నాయన్న కేటీఆర్. పంచాయతీ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం పోల్కొని గుట్ట తండాలో నూతనంగా గెలుపొందిన మండలం పోల్కొని గుట్ట తండా గ్రామ సర్పంచ్ రాత్లవత్ భాస్కర్ నాయక్, డిప్యూటీ సర్పంచ్ రాత్లావత్ దేవి రవి నాయక్ , వార్డు సభ్యులు రాకేష్ నాయక్, అనూష రాజేష్ నాయక్, మూడవత్ సాయి సిరి, బంగారి పుల్యా నాయక్,శంకర్ నాయక్ ,కొత్తగా ఎన్నికైన సర్పంచ్, డిప్యూటీ సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించిన మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు. నూతనంగా గెలుపొందిన నాయకులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అభివృద్ధి పనులు శరవేగంగా చేసి మంచి పేరు ప్రతిష్టలు పొందాలని కేటీఆర్ సూచించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్ మూడవత్ శశికల లక్ష్మన్ నాయక్, పెద్దలు పాత్లావత్ రాజు, రమేష్, మహేందర్, తారసింగ్ స్వామి, మాజీ డిప్యూటీ సర్పంచ్ దీప్ల నాయక్ ,మల్లేష్. తదితరులు పాల్గొన్నారు.



## 18 కోట్లు పలికిన పతిరణ

జయభేరి, ముంబై, డిసెంబర్ 16:

ఐపీఎల్ వేలంలో శ్రీలంక యువ పేసర్ మతీశ పతిరణ జాక్‌పాట్ కొట్టాడు. అతడిని కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) ఫ్రాంచైజీ ఏకంగా రూ.18 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. తన అసాధారణ బౌలింగ్ శైలితో గుర్తింపు పొందిన ఈ యార్కర్ స్పెషలిస్ట్ కోసం కేకేఆర్ తమ పర్సులోని అధిక మొత్తాన్ని వెచ్చించడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ కొనుగోలుతో కోల్‌కతా బౌలింగ్ విభాగం మరింత పటిష్ఠంగా మారింది. ఇప్పటికే జట్టుతో ఉన్న అనుభవజ్ఞులైన టిమ్ సౌథీ, డ్వేన్ బ్రావోల మార్గదర్శకత్వంలో పతిరణ ఆడనున్నాడు. వీరిద్దరి పర్యవేక్షణలో అతని నైపుణ్యాలు మరింత మెరుగవుతాయని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గత సీజన్లలో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడిన పతిరణ, డెత్ ఓవర్లలో తన అద్భుతమైన బౌలింగ్‌తో జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు కేకేఆర్ తరఫున కూడా అదే ప్రదర్శనను పునరావృతం చేస్తాడని ఫ్రాంచైజీ యాజమాన్యం గట్టి నమ్మకంతో ఉంది. ఈ వేలంలో అత్యధిక ధర పలికిన ఆటగాళ్లలో పతిరణ ఒకడిగా నిలిచాడు.

## మెస్సీ కార్యక్రమం గందరగోళం..

- మంత్రి రాజీనామా



జయభేరి, కోల్ కత్తా, డిసెంబర్ 16:

కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియంలో లియోనెల్ మెస్సీ కార్యక్రమం సందర్భంగా జరిగిన గందరగోళ సంఘటనలపై ప్రభుత్వం దర్యాప్తుకు ఆదేశించడంతో పశ్చిమ బెంగాల్ క్రీడా శాఖ మంత్రి అరూప్ బిశ్వాస్ మంగళవారం రాజీనామా చేశారు. ఈ సంఘటనకు సంబంధించి విమర్శలను ఎదుర్కొన్న ఆయన, స్వేచ్ఛాయుత మరియు న్యాయమైన దర్యాప్తు జరగడం కోసం తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.తన రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి అందజేసినట్లు తెలిపారు. దర్యాప్తు నిష్పక్షపాతంగా జరగడం కోసం తాను రాజీనామా చేస్తున్నానని ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి చేతితో రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు.మమతా బెనర్జీకి అత్యంత విశ్వసనీయ అనుచరులలో ఒకరు అరూప్ బిశ్వాస్. తృణమూల్ కాంగ్రెస్‌లో శక్తివంతమైన నాయకుడు. వచ్చే సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదని ఈ నిర్ణయం ద్వారా అర్థమవుతోంది.అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ పర్యటన వేళ కోల్‌కతా స్టేడియంలో ఉద్రిక్తతలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. మెస్సీ 20 నిమిషాల్లోనే అక్కడి నుండి వెళ్లిపోవడంతో తీవ్ర నిరాశకు గురైన అభిమానులు స్టేడియంలో కుర్చీలు ధ్వంసం చేసి, గుడ్లు విసిరి గందరగోళం సృష్టించారు. ఈ ఘటనపై బెంగాల్ ప్రభుత్వం దర్యాప్తు చేస్తున్న సమయంలో రాజీనామా వంటి కీలక పరిణామం చోటు చేసుకుంది.

## గ్రామ ప్రజలకు న్యాయం జరగాల్సిందే..

- వాసాలమర్రి గ్రామ పంచాయతీ ఎన్నికలలో జరిగిన అన్యాయంపై తెలంగాణ భవన్‌లో KTRకి వినతి





జయభేరి, తుర్కపల్లి, డిసెంబర్ 16 :

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పంచాయతీ ఎన్నికలలో జరిగిన తీవ్రమైన అన్యాయంపై ఈ రోజు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డితో పలుగుల ఉమారాణి నవీన్ కుమార్ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వాసాలమర్రి గ్రామ పంచాయతీ ఎన్నికలలో జరిగిన అన్యాయాన్ని, ఎన్నికల ప్రక్రియలో చోటు చేసుకున్న అక్రమాలు, నియమావళి ఉల్లంఘనలు, ప్రజాస్వామ్య విరుద్ధ చర్యలను పూర్తిగా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు స్పష్టంగా ఇచ్చిన తీర్పును పక్కనపెట్టి, అన్యాయంగా ఫలితాన్ని మార్చే ప్రయత్నాలు జరిగాయని వివరించారు. ఈ అంశాలను శ్రద్ధగా విన్న కేటీఆర్ వాసాలమర్రి గ్రామ ప్రజలకు న్యాయం జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటం బీఆర్ఎస్ పార్టీ ధ్యేయమని పేర్కొంటూ, ఈ అన్యాయంపై న్యాయపోరాటం చేపట్టడంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అవసరమైతే న్యాయస్థానాలు, ఎన్నికల అధికారుల ముందు ఈ అంశాన్ని బలంగా వినిపిస్తామని తెలిపారు. వాసాలమర్రి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జరిగిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతుందని, ఇలాంటి అన్యాయాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సభ్యుడు పలుగుల ఉమారాణి నవీన్ తదితరులు పాల్గొన్నారు.


## ఎన్నికల్లో గెలుపొందిన నాయకులను సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

- మొగిలిగిద్ద, కడియాల కుంట, సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించిన ఎమ్మెల్సీ



జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 16 :

రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నాయకులను ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన బుగ్గ క్రిష్ణ,ఉప సర్పంచ్ లక్ష్మి రాము, కడియాల కుంట గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మూడవత్ రాజు నాయక్ చౌహాన్, ఉప సర్పంచ్ తౌసింగ్, వార్డు సభ్యుల మమతా శ్రీనివాస్,నిహారిక మహేష్,బెరుమాలి రమేష్, కొత్తపేట చందు, డిజె ప్రవీణ్, కుమ్మరి మహేష్, మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణ, అనుమరి రాజు, కడియాలకుంట వార్డు సభ్యులు రవీందర్ నాయక్, థౌసింగ్, గోపి, నీలా జ్యోతి, దేవి, ప్రియాంక, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్,మాజీ వర్డ్ నెంబర్ చందులాల్,నినావత్ శంకర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ; మీపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సంక్షేమ కోసం ప్రజల పక్షాన నిలబడి అన్ని విధాల ఇచ్చిన హామీలను సకాలంలో నెరవేర్చి మంచి పేరు ప్రతిష్టలు పొందాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన అందరి నాయకులకు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. మంచి నాయకత్వంతో ప్రజలలో ఉంటూ ప్రజల సంక్షేమానికి నూతన ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఉన్నతమైన అభివృద్ధి చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిలో నిలవాలని నూతనంగా ఎన్నికైన నాయకులకు నవీన్ కుమార్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్స్ కు 22 నుంచి ట్రైనింగ్

జయభేరి, విజయవాడ, డిసెంబర్ 16:

పోలీసు శాఖలో ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న కానిస్టేబుళ్ల భర్తీ ప్రక్రియను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి చేసింది. గత ప్రభుత్వం వదిలేసిన కానిస్టేబుల్ పోస్టుల భర్తీని తాము విజయవంతంగా పూర్తి చేశామని కూటమి నేతలు చెబుతున్నారు. 6,100 మందిని రిక్రూట్ చేసుకునేందుకు నోటిఫికేషన్ రాగా, అందులో 6,014 మంది సెలక్ట్ అయ్యారు. తరువాత 5,757 మంది ట్రైనింగ్ కు ఎంపిక కాగా.. సివిల్ కానిస్టేబుళ్లుగా 3,343 మంది, APSP కానిస్టేబుళ్లుగా 2,414మంది ఎంపికయ్యారు. సివిల్ విభాగంలో మహిళా కానిస్టేబుళ్లు 993 మంది ఉన్నారు. కానిస్టేబుల్ పోస్టులకు ఈ నెల 22 నుంచి ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పోలీసు శాఖలోకొత్తగా జాయిన్ అవుతున్న వారితో మంగళవారం సమావేశం అయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పెండింగ్ లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ ను పూర్తి చేసి ఉద్యోగాల భర్తీ చేపట్టి ప్రక్రియను పూర్తి చేసింది.కొన్ని నెలల నెలల కిందట ఏపీలో మెగా డీఎస్సీ నిర్వహించి 15,941 మందికి ఉద్యోగాలు ఇచ్చింది రాష్ట్ర ప్రభుత్వం. తాజాగా 6,104 పోస్టులతో పోలీసు శాఖలో కానిస్టేబుల్ పోస్టుల ఖాళీలను భర్తీ చేసింది. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను మభ్య పెట్టడానికి మొక్కుబడిగా నోటిఫికేషన్ ఇచ్చిందని కూటమి నేతలు విమర్శించారు. ఈ సమస్యపై దృష్టి పెట్టి యువతకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వడంతో పాటు శాంతి భద్రతల్ని పరిరక్షించడంలో పోలీసుల పాత్ర కీలకమని రిక్రూట్ మెంట్ ప్రక్రియ పూర్తి చేసింది.

# ఆస్ట్రేలియా నిందితుల కేరాఫ్ హైదరాబాద్..?





జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 16:

ఆస్ట్రేలియాలోని ప్రసిద్ధ బాండీ బీచ్‌లో డిసెంబర్ 14 సాయంత్రం జరిగిన దారుణమైన షూటింగ్ ఘటనలో 15 మంది మరణించగా, 24 మందికి గాయాలయ్యాయి. దాడి చేసినవారిని తండ్రికొడుకులు అయిన సజీద్ అక్రమ్, నవీద్ అక్రమ్ గా గుర్తించారు. సజీద్ ఘటనాస్థలంలోనే పోలీసుల కాల్పుల్లో మరణించాడు. నవీద్ గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విరిద్దరూ మొదట పాకిస్తాన్ నుంచి వలస వచ్చారని అనుకున్నారు. కానీ వారు భారత్ లోని హైదరాబాద్ నుంచి వచ్చినట్లుగా తాజాగా గుర్తించారు. సజీద్ అక్రమ్ హైదరాబాద్‌కు చెందినవాడు. 1998లో స్టూడెంట్ వీసాపై ఆస్ట్రేలియాకు వెళ్లాడు. అక్కడ క్రిస్టియన్ మహిళను పెళ్లి చేసుకున్న తర్వాత కుటుంబం అతనితో సంబంధాలు తెంచుకుందని ఇక్కడి అతని బంధువులు చెబుతున్నారు. సజీద్ తల్లి ఇప్పటికీ హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. అనారోగ్యంతో ఉన్నప్పటికీ అతను ఆమె గురించి ఎన్నడూ అడిగి తెలుసుకోలేదని సోదరుడు తనను సంప్రదించిన మీడియా ప్రతినిధులకు చెబుతున్నాయి. ఆస్తి పంపకాల కోసమే ఓ సారి సజీద్ హైదరాబాద్ వచ్చినప్పుడు సోదరులతో గొడవ పడినట్లుగా తెలుస్తోంది. అధికారులు కుటుంబాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. మిగతా కుటుంబ సభ్యులను కూడా ప్రశ్నించనున్నారు. సజీద్ తండ్రి సౌదీ అరేబియాలో ఉపాధి కోసం వెళ్లాడు.

అక్కడి నుంచి తిరిగి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో అపార్ట్‌మెంట్ కొనుగోలు చేశాడు. డిసెంబర్ 14న బొండి బీచ్ సమీపంలోని పార్క్‌లో హనుక్కా ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇద్దరు షూటర్లు పుట్‌బ్రిడ్జ్ నుంచి కాల్పులు ప్రారంభించారు. ఒకరు నలుపు దుస్తులు, మరొకరు తెలుపు ప్యాంట్ ధరించి ఉన్నారు. దాడి మొదలై మూడు నిమిషాలకు 43 ఏళ్ల అహ్మద్ అల్‌అహ్మద్ అనే వ్యక్తి ఒక షూటర్‌ను వెనుక నుంచి దాడి చేసి ఆయుధాన్ని లాగేశాడు. అతను గాయపడ్డాడు కానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతన్ని "హీరో"గా కొనియాడుతున్నారు. పోలీసులు షూటర్లతో కాల్పులు జరిపి సజీద్‌ను అక్కడే చంపారు. నవీద్‌ను గాయపరిచారు. సజీద్‌కు ఆరు ఆయుధాలకు లైసెన్స్ ఉంది. దాడికి ముందు తండ్రికొడుకు ఫిలిప్పీన్స్‌కు వెళ్లి 28 రోజులు ఉన్నారు. ఆ ప్రయాణం దర్యాప్తు చేస్తున్నారు. కారులో ఇస్లామిక్ స్టేట్ జెండాలు, బాంబులు దొరికాయి. దీంతో ఉగ్రవాద శిక్షణ కోసం వెళ్లి వచ్చారని అనుమానిస్తున్నారు.

**అసలేం జరిగిందంటే..**

ఫిలిప్పీన్స్ ఇమ్మిగ్రేషన్ బ్యూరో తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు సాజిద్ అక్రమ్ (50) ఇండియన్ పాస్‌పోర్ట్ ఉపయోగించి ఫిలిప్పీన్స్‌లోకి వచ్చినట్టు తెలిపారు. అతడు కుమారుడు, మరో నిందితుడైన నవీద్ అక్రమ్ (24) ఆస్ట్రేలియా పాస్‌పోర్ట్‌తో ప్రయాణించారని, ఇద్దరూ నవంబరు 1న సిడ్నీ నుంచి వచ్చి నవంబరు 28 వరకు ఉన్నారని పేర్కొన్నారు. ఇమ్మిగ్రేషన్ విభాగం అధికార ప్రతినిధి డానా సాండోవోల్ మాట్లాడుతూ... సాజిద్, నవీద్‌లు తాము దావో నగరానికి వెళ్తున్నామని డిక్లరేషన్ ఇచ్చి, సిడ్నీకి రిటర్న్ టిక్కెట్లు బుక్ చేసుకున్నారని తెలిపారు. సాజిద్ అక్రమ్ భారత్ పాస్‌పోర్ట్, అతడి కుమారుడు నవీద్ ఆస్ట్రేలియా పాస్‌పోర్ట్‌లను ఉపయోగించారని చెప్పారు.ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధం ఉన్న నెట్‌వర్క్‌లు ఫిలిప్పీన్స్‌లో పనిచేస్తున్నాయని తెలిసింది. ఆ దేశ దక్షిణ ప్రాంతంలో ఇవి కొంత ప్రభావాన్ని చూపాయి. 2017 మరావి ముట్టడి సమయంలో ప్రభావం చూపిన ఉగ్రమూక దక్షిణ మిండానావో ద్వీపంలో ప్రస్తుతం బలహీనపడి చిన్న సమూహాలకే పరిమితమైంది. 'ప్రాథమిక నివేదికలు ఐఎస్ ప్రేరణతో జరిగిన ఉగ్రదాడిని సూచిస్తున్నాయి..

తండ్రీకొడుకులే ఈ ఘాతుకానికి పాల్పడ్డారు' అని ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీస్ కమిషనర్ క్రిస్సీ బార్రెట్ మీడియాకు తెలిపారు.కాగా, సాజిద్ హైదరాబాద్‌లోనే పాస్‌పోర్ట్ పొందినట్టు గుర్తించారు. స్టూడెంట్ వీసాతో 1998 నవంబరులో ఆస్ట్రేలియాకు వెళ్లిన అతడు.. 2001లో పార్ట్నర్ వీసా, 2002లో రెసిడెంట్ రిటర్న్ వీసా పొందాడని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఐరోపాకు చెందిన మహిళ వెనరా గ్రోసాను వివాహం చేసుకున్న సాజిద్‌కు కుమారుడు నవీద్, కుమార్తె ఉన్నారని, వారికి ఆస్ట్రేలియా పౌరసత్వం ఉందని చెప్పారు. గత 25 ఏళ్లలో కేవలం ఆరుసార్లు మాత్రమే సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌కు వచ్చి వెళ్లాడని అన్నారు. 2017లో తన తండ్రి మరణించినప్పుడు వచ్చినా అంత్యక్రియలకు మాత్రం హాజరుకాలేదు, తర్వాత 2022లో టోలిచౌక్‌లోని తమ ఆస్తులను అమ్ముకోడానికి వచ్చాడని డీజీపీ వివరించారు. ఇప్పటికీ సాజిద్ వద్ద ఇండియన్ సాప్‌పోర్ట్ ఉందన్నారు. హైదరాబాద్‌లో బీకామ్ చదివిన సాజిద్‌పై ఇక్కడ ఎటువంటి క్రైమ్ రికార్డులు లేవని వివరించారు.

# బీఆర్ఎస్ సమావేశం 21వ తేదీకి వాయిదా




జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 16:

డిసెంబర్ 19న జరగాల్సిన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం, బీఆర్ఎస్ ఎల్పీ (శాసనసభాపక్ష) సమావేశాలు వాయిదా పడ్డాయి. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ నెల 21వ తేదీకి పార్టీ కీలక సమావేశాలను వాయిదా వేసినట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ సమావేశాలు వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగియనున్నాయి. ఈ కారణంగా, కీలక సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు కూడా పాల్గొనేందుకు వీలుగా ఈ సమావేశాన్ని కేసీఆర్ వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రతిపక్షనేత కేసీఆర్ అధ్యక్షతన ఈ నెల 21వ తేదీన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారు.

**జల వివాదాలు, ప్రజా ఉద్యమాలపై బీఆర్ఎస్ సమావేశం**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం తెలంగాణ భవన్‌లో ఈ నెల 21వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుండి జరగనుంది. ఈ సమావేశం సందర్భంగా ప్రధానంగా కృష్ణా గోదావరి జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి, గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిపై చర్చించనున్నారు. దానితోపాటు, ఆంధ్రప్రదేశ్ గోదావరి, కృష్ణా జలాలను కొల్లగొడుతున్నా, దానిని అడ్డుకునే విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందనే అంశంపై చర్చిస్తారు. తెలంగాణ ప్రజల, రైతాంగ సాగునీటి హక్కులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని పార్టీ భాస్తోంది. తదుపరి నిర్వహించబోయే తెలంగాణ ప్రజా ఉద్యమాలకు సంబంధించి ఈ విస్తృతస్థాయి సమావేశంలో చర్చించనున్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 91 టీఎంసీలు కేటాయించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం 45 టీఎంసీలు ఇస్తే చాలని కేంద్రానికి చెప్పడం బాధాకరమని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి 45 టీఎంసీలకు అంగీకరిస్తూ కేంద్రం వద్ద మోకరిల్లడం రాష్ట్ర రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టడమేనని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేయడమేనని ఆరోపించింది. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ ప్రజలు, రైతాంగ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని విమర్శించారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా ఒక్కరు కూడా దీనిపై మాట్లాడకపోవడం బాధాకరం అని, బీజేపీ పార్టీయే తెలంగాణ ప్రయోజనాలకు, రైతాంగ ప్రయోజనాలకు గండి కొడుతున్నదని బీఆర్ఎస్ పేర్కొంది.

**ప్రత్యక్ష పోరాటాలకే కేసీఆర్ ప్రాధాన్యత**

తెలంగాణ రాష్ట్రానికి సాగునీటి విషయంలో కేంద్ర బీజేపీ చేస్తున్న అన్యాయాన్ని గానీ, కావేరి తదితర నదుల అనుసంధానం పేరుతో ఆంధ్ర రాష్ట్ర జలదోపిడీకి సహకరిస్తున్న కేంద్ర బీజేపీ విధానాన్ని గానీ ఎదుర్కోవాలంటే, తెలంగాణ సమాజం మరొకసారి ప్రత్యక్ష పోరాటాలే మార్గమని కేసీఆర్ భావిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే గనుక తిరిగి వచ్చి ఉంటే ఈపాటికి పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి నీళ్లు అందేవని, ఆ ప్రాంత ప్రజలు, రైతాంగ ప్రయోజనాలు కాపాడబడేవని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం, పాలమూరు రంగారెడ్డి, నల్గొండ ప్రజల ప్రయోజనాల పట్ల పూర్తి నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడం వల్ల పూచిక పొల్లంత పని కూడా చేయలేకపోవడం వల్ల ఆ ప్రాంతం ప్రజలు, రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రెండేళ్లు గడిచినా తెలంగాణ రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇంకా తెలంగాణ సమాజం మౌనం వహించదని బీఆర్ఎస్ పేర్కొంది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు, కృష్ణా జలాలలో కేవలం 45 టీఎంసీలు ఒప్పుకోవడం అనేది ఘోరం, దుర్మార్గం అన్నారు. సాగునీరు, తెలంగాణ రైతాంగ ప్రయోజనాలను కాపాడే విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నటికీ రాజీ పడబోదని స్పష్టం చేసింది. ఈ సమయంలో పలు అంశాలను ఈ 21న నిర్వహించబోయే సంయుక్త సమావేశంలో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ నేతలు చర్చించనున్నారు. అందుకు అనుగుణంగా చేపట్టబోయే పోరాటం, నిరసన కార్యాచరణపై కీలక నిర్ణయాలు ఉంటాయి.



## పరవాడలో కోటి సంతకాల సేకరణలో కదంతొక్కిన వైకాపా శ్రేణులు

✦ భారీగా తరలివచ్చిన వైస్సార్సీపీ నాయుకులు, కార్యకర్తలు

జయభేరి, పరవాడ:

పరవాడ మండలం నుండి అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి గుడివాడ అమర్నాద్ ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రతులను తాడేపల్లి పార్టీ సెంట్రల్ ఆఫీసుకు తరలించే రాలీ కి పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త అదీప్ రాజ్ ఆదేశాలతో మండలం నుంచి నాయుకులు,కార్యకర్తలు భారీగా బయలుదేరారు.ఈ కార్యక్రమంను పరవాడ మండల వైఎస్ఆర్సి పి నాయకులు కార్యకర్తలు పరవాడ మండలం వైసీపీ పార్టీ ఆఫీసు వద్ద నుండి రాలీనిగా బయలుదేరారు ఈ కార్యక్రమంను జెండా ఊపి ప్రారంభించిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల, పాయకరావుపేట నియోజకవర్గాల పరిశీలకుడు పయిల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పి ఎస్ రాజు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు మొదలుపెట్టారు. ఈ యొక్క ర్యాలీలో మండల సీనియర్ నాయకుడు చుక్క రామునాయుడు, వైస్ ఎంపీపీ బందం నాగేశ్వరరావు, సర్పంచ్లు వెన్నల అప్పారావు, కుంద్రపు సీతారామయ్య, బొండా కనకారావు, పల్లా అప్పారావు( కబాడి) ఎంపీటీసీ గోల్ల విల్లి శ్రీను, బొంధి అచ్చిబాబు, మాజీ ఎంపీటీసీ కావలి రాజు, బొద్దపు చిన్నారావు, బురద రాజు, చరణ్ రాజ్, తిక్కాడ సత్యన్నారాయణ, మసేనమ్మ, నందవరపు శ్రీను, సుత్తీలు కిరణ్, సునీల్, పైల హరీష్, పైల పైడం నాయుడు, కావలివాసు, మొల్లి వెంకట్, పల్ల గోవింద్,తోట పవన్, కేవీ రాజు, బత్తి అప్పారావు, అడ్డూరి శ్రీను వాస్, బొబ్బిలి సత్తిబాబు, కూంద్ర పు తాతాజి, బండారు శ్రీవణ్, దాదా నాయుడు, నరేష్, నారపిన్ని శ్రీను, అరుణ్ కుమార్, కూంద్రపు సన్యాసినాయుడు,రాజాన సత్యం, పైల సన్యాసినాయుడు, వెన్నల అయ్య బాబు, పైల రేగారావు,ముత్యాలనాయుడు, సిరపురపు చంటి, ఈదలపాక సన్యాసిరావు, కుంద్రపు ఉమామహేశ్వరి, పాశిల ధివ్య, చిన మసేను, నల్ల మసేన్, కోటా అప్పారావు, యల్లాజీ హరీష్, బోండా శ్రీను, సంజీవరావు,బొద్దపు శ్రీను, వివిధ గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

✦ వెంకట్ రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ రమేష్ ను సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 16 :

గ్రామ పంచాయతీ ఎన్నికలో ఎమ్మెల్యే శంకర్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాలావత్ రమేష్ విజయాన్నీ సాధించడంతో నూతన సర్పంచ్ డిప్యూటీ సర్పంచ్ వార్డు సభ్యులను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ; అధికార పార్టీతోనే అన్ని విధాల అభివృద్ధి పనులు సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండి ఏ ఆపద వచ్చినా ముందు ఉండేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. నూతనంగా గెలుపొందిన నాయకులకు అభివృద్ధి పనులలో అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు. వెంకట్ రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ రమేష్, డిప్యూటీ సర్పంచ్ నవీన్ కుమార్ రెడ్డి, వార్డు సభ్యులు అల్లే లింగం, బాదావత్ కిషన్, బాదావత్ విజయమ్మకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శంకర్. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## నాయి బ్రాహ్మణులు సామాజిక వివక్షతపై పోరాడాలి



జయభేరి, గార్ల, డిసెంబర్ 16:

తరతరాలుగా సామాజిక, మానవ సేవలు అందిస్తున్న నాయి బ్రాహ్మణులు సామాజిక చైతన్యంతో,ఆర్థిక పొదుపును పాటిస్తూ,సామాజిక వివక్షతలపై పోరాడాలని చైతన్య బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీ లీగల్ అడ్వైజర్ విశ్వ జంపాల పిలుపునిచ్చారు.నాయి బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీ 10వ వార్షిక సభ మండల కేంద్రంలో సొసైటీ అధ్యక్షులు జంపాల శ్రీను అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ జంపాల మాట్లాడుతూ, సామాజిక, ఆర్థిక, రాజకీయ వివక్షతలను ఎదుర్కొంటున్న నాయి బ్రాహ్మణులతో పాటు వివిధ వృత్తి కులాల ప్రజలు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ సమాజంలో తాము ఎదుర్కొంటున్న వివక్షతలను అధిగమించాలని అన్నారు. సమాజంలో కొన్ని కులాలు మాత్రమే ఆర్థిక సామాజిక రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయిస్తూ సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నాయని అన్నారు.ఆధిపత్య వర్గాలతో వెనుకబడిన వర్గాలు నిత్యం ఘర్షణ పడాల్సిన పరిస్థితులను పాలకవర్గాలు సృష్టిస్తున్నాయని అన్నారు.సామూహిక, సంఘటిత పోరాటాలతోనే బహుజనులు రాజ్యాధికారానికి రావాలని అందుకోసం నిరంతరం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం చైతన్య నాయి బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా జంపాల శ్రీను, ఉపాధ్యక్షురాలుగా నిమ్మకంటి లత,ప్రధాన కార్యదర్శిగా దూదిపాల రఘురాం,సహాయ కార్యదర్శిగా ఎల్లంకి లాలు ప్రసాద్,కోశాధికారిగా ఎల్లంకి లక్ష్మయ్య లతో పాటు 11 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, జంపాల జంపన్న, ఎల్లంకి లక్ష్మయ్య,జంపాల సతీష్, దూదిపాల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



# చికిరి చికిరి.. మేనియా

రామ్‌చరణ్ 'పెద్ది' చిత్రంలోని 'చికిరి చికిరి..' పాట ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఏ.ఆర్.రెహమాన్ స్వరపరచిన ఈ పాటలోని హుషారైన బీట్స్, ఆకట్టుకునే రిథమ్ సంగీత ప్రియుల్ని ఫిదా చేస్తున్నాయి. తెలుగులో వంద మిలియన్ల వ్యూస్ సాధించిన ఈ పాట పాన్ ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో 150 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి సంచలనం సృష్టిస్తున్నది. రామ్‌చరణ్ సిగ్నేచర్ డ్యాన్స్ మూమెంట్స్, అద్భుతమైన విజువల్స్ ఈ పాట పాపులర్ కావడానికి దోహదపడిన అంశాలని చెబుతున్నారు. 'చికిరి చికిరి..' పాట పాన్ ఇండియా స్థాయిలో సూపర్‌హిట్ కావడంతో 'పెద్ది' సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తున్నది. రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

# రైతు పాత్రలో కనిపిస్తా!



'ఈ సినిమాలో నా పాత్ర భిన్నంగా ఉంటుంది. చూసే ప్రేక్షకుడికి 'వీడు మంచోడా? చెడ్డోడా?' అనే అనుమానం వస్తుంది. ఇందులో నేను వ్యవసాయదారుడిగా కనిపిస్తా. ఈ సినిమాలోని అన్ని పాత్రలూ నా చుట్టూనే తిరుగుతాయి. అంత ప్రాధాన్యత ఉన్న పాత్ర నాది' అని తెలిపారు నటుడు శివాజీ. ఆయన ప్రధానపాత్ర పోషించిన చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకుడు. రవీంద్ర బెనర్జీ నిర్మాత. ఈ నెల 25న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా మంగళవారం శివాజీ విలేకరులతో మాట్లాడారు. 'అన్ని రకాల భావావేశాలూ ఉన్న సినిమా 'దండోరా'. ఇందులో గొప్ప కథనం ఉంటుంది. 'కోర్ట్' సినిమాలో మంగపతి పాత్రకు ఎంత స్పందన వచ్చిందో అంతే స్పందన 'దండోరా'లోని పాత్రకు కూడా వస్తుంది. డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్ర నాది. బిందుమాధవి, నవదీప్, నందు, రవికృష్ణ అందరూ అద్భుతంగా నటించారు. సాంకేతికంగా కూడా సినిమా బావుంటుంది.' అని శివాజీ చెప్పారు. 'సాంప్రదాయని సుప్పిని సుద్ధపూసని' అనే సినిమా చేశానని, త్వరలోనే ఆ సినిమా రానున్నదని, అలాగే ఆదిత్య హాసన్ దర్శకత్వం వహించిన 'ఎపిక్' సినిమా అద్భుతంగా ప్రతి ఫ్యామిలీ కనెక్టయ్యేలా ఉంటుందని శివాజీ పేర్కొన్నారు.



# గ్లోయింగ్ స్కిన్ సీక్రెట్ రివీల్ చేసిన మిల్కీ బ్యూటీ


సౌత్ ఇండియన్ సినిమా స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆమె చర్మం పాల మీగడలా మెరుస్తూ, కాంతివంతంగా ఉంటుంది. అందుకే ఆమెను 'మిల్కీ బ్యూటీ' అని కూడా పిలుస్తారు. ఇంతటి అద్భుతమైన అందం వెనుక ఉన్న బ్యూటీ సీక్రెట్‌ను తమన్నా.. సౌత్ ఇండియన్ సినిమా స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆమె చర్మం పాల మీగడలా మెరుస్తూ, కాంతివంతంగా ఉంటుంది. అందుకే ఆమెను 'మిల్కీ బ్యూటీ' అని కూడా పిలుస్తారు. ఇంతటి అద్భుతమైన అందం వెనుక ఉన్న బ్యూటీ సీక్రెట్‌ను తమన్నా స్వయంగా తన అభిమానుల కోసం పంచుకున్నారు. కెమికల్స్ లేని, ఇంట్లో సులభంగా తయారు చేసుకోగలిగే ఫేస్ మాస్క్‌లను తాను చిన్నప్పటి నుంచీ ఉపయోగిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# ప్రపంచంలో అత్యంత అందమైన టాప్10 ఇండియా నుంచి ఒకే ఒక్కరు..

సినిమా ఇండస్ట్రీలో అందానికి ఉన్న ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పరిశ్రమలో ఎక్కువ కాలం మనుగడ సాగించాలంటే అభినయంతో పాటూ అందమూ చాలా ముఖ్యం. కొన్నిసార్లు కేవలం గ్లామర్ నే ప్రాతిపదికన తీసుకుని సినిమా ఛాన్సులు వెతుక్కుంటూ వస్తుంటాయి. అలా ఈ ఏడాది అత్యంత అందమైన హీరోయిన్ల జాబితా ఒకటి రిలీజ్ అయ్యింది. ఐఎమ్ డీబీ లిస్ట్ ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా టాప్ టెన్ హీరోయిన్ల జాబితాను విడుదల చేసింది. ఈ అందాల తారల జాబితాలో ఇండియా నుంచి కేవలం ఒకే ఒక్క హీరోయిన్ కు మాత్రమే స్థానం దక్కింది. ఈ జాబితాలో ఆస్ట్రేలియాకు చెందిన మార్గోట్ రాబీ మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత అమెరికా బ్యూటీ షైలీన్ వుడ్లీ రెండో స్థానంలో నిలిచింది. మూడు, నాలుగు ప్లేసుల్లో చైనాకు చెందిన దిల్‌రుబా దిల్మురాత్, సౌత్ కొరియా బ్యూటీ నాన్సీ మెక్‌డోనీ నిలిచారు. ఈ జాబితాలో టాప్5 లో బాలీవుడ్ భామ కృతి సనన్ స్థానం దక్కించుకుంది. ఆ తర్వాత పాకిస్తాన్‌కు చెందిన హానియా అమీర్ ఆరో స్థానంలో నిలిచింది. ఆ తర్వాత వరుసగా స్పెయిన్‌కు చెందిన అనా డి అర్మాస్, పారిస్‌కు చెందిన ఎమ్మా వాట్సన్, అమెరికాకు చెందిన అంబర్ హెర్డ్, టర్కీ బ్యూటీ హ్యాండే ఎర్సెల్ నిలిచారు. ఈ జాబితాలో ఇండియా నుంచి బాలీవుడ్ అందాల తార కృతి సనన్ మాత్రమే చోటు దక్కించుకుంది. ఆమె ఈ లిస్టులో టాప్5 ప్లేసులో నిలిచింది. బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా వెలుగొందుతోన్న కృతి తెలుగు ఆడియెన్స్ కు కూడా పరిచయమే. మహేష్ బాబు నేనొక్కడినే సినిమాతోనే ఇండస్ట్రీకి పరిచయమైన ఈ అందాల తార ఆ తర్వాత దోచెయ్ సినిమాలోనూ నటించింది. ఇక ప్రభాస్ ఆది పురుష్ సినిమాలో సీతగా నటించి అందరి మన్ననలు అందుకుంది.



# ప్రభాస్, నిధి అగర్వాల్ మ్యాజిక్.. రాజాసాబ్ సాంగ్ లాంచ్ టైం ఫిక్స్



టాలీవుడ్ డైరెక్టర్ మారుతిగ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంబోలో వస్తోన్న చిత్రం రాజాసాబ్. పాన్ ఇండియా బ్యాక్‌డ్రాప్‌లో హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్, రిద్ది కుమార్ ఫీ మేల్ లీడ్ రోల్‌స్‌లో నటిస్తున్నారు. ఎస్ థమన్ మ్యూజికల్ ఆల్బమ్ నుంచి మరో సాంగ్ వస్తోంది.

ఈ మూవీలో ప్రభాస్, నిధి అగర్వాల్ కాంబోలో వచ్చే Sahana Sahana ట్రాక్‌ను హైదరాబాద్‌లోని లులూ మాల్‌లో లాంచ్ చేయనున్నారు. రేపు సాయంత్రం 5 గంటల నుంచి సాంగ్ లాంచ్ ఈవెంట్ షురూ కానుంది. ప్రభాస్, నిధి అగర్వాల్ సిల్వర్ స్క్రీన్‌పై మ్యూజికల్ మ్యాజిక్‌చేయబోతున్నారంటూ షేర్ చేసిన లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే షేర్ చేసిన రాజాసాబ్ పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్స్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.

రాజాసాబ్ గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌కు విజువల్ ట్రీట్ ఇస్తున్నాడు. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**